31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

మంగళవారం,ఆగస్టు 18 ,2026

పేజీలు : 8

## కొండగట్టు వద్ద ఆర్టీసీ బస్సు-లారీ ఢీ

- 20 మందికి గాయాలు ఇద్దరి పరిస్థితి విషమం
- క్షతగాత్రులను పరామర్శించిన అదనపు కలెక్టర్ రాజగౌడ్





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 17 :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు సమీపంలో, సోమవారం ఎదురెదురుగా వస్తున్న ఆర్టిసి బస్సు-లారీ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో 20 మంది ప్రయాణికు లకు గాయాలు కాగా ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. గాయపడిన ప్రయాణికులను చికిత్స నిమిత్తం జగిత్యాల జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజగౌడ్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. సుజాత పరామర్శించారు. అనంతరం అదనపు -మిగతా 2లో

### దొంగల ఆటకు చెక్ పెట్టిన

## నిర్మల్ పోలీసులు




- 25 దొంగతనాల్లో ఐదుగురు నిందితుల ప్రమేయం
- ఏఎస్పీ సాయి కిరణ్



**చురకలు ప్రతినిధి,నిర్మల్, ఆగష్టు, 17 :** నిర్మల్ జిల్లాలో దేవాలయాలు, ఇళ్లు, దుకాణాలను లక్ష్యంగా చేసుకుని వరుసగా దొంగతనాలకు పాల్పడుతున్న నిందితులను నిర్మల్ జిల్లా పోలీసులు ప్రత్యేక దర్యాప్తు ద్వారా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ఎస్పీ.జానకి షర్మిల దొంగతనాల నివారణ కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టైగర్స్ టాస్క్ ఫోర్స్ బృందం దొంగతనాలపై ప్రత్యేక దృష్టి సారించి, భైంసా ఏఎస్పీ, నిర్మల్ డీఎస్పీ ఆధ్వర్యంలో సీసీ కెమెరా ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలు, నిందితుల కదలికలు, గత నేరాల వివరాలను విశ్లేషిస్తూ దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో అదుపులోకి తీసుకున్న ఐదుగురు నిందితులకు నిర్మల్ జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన మొత్తం 25 దొంగతనాల కేసుల్లో ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వీటిలో 16 కేసులకు -మిగతా 2లో

### విజిబుల్ పోలీసింగ్‌పై

## ప్రత్యేక దృష్టి సారించాలి





- రౌడీషీటర్లు, హిస్టరీ షీటర్లపై నిరంతరం నిఘా ఉంచాలి
- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్

**చురకలు విలేకరి, మల్యాల, ఆగస్టు 17 :** విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై నిరంతరం నిఘా ఉంచాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా సోమవారం మల్యాల సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డ్స్ ను, పరిసరాలను తనిఖీ చేశారు. సర్కిల్ కార్యాలయానికి సంబంధించిన సర్కిల్ ఇన్ఫర్మేషన్ బుక్, క్రైం రికార్డు, ప్రాపర్టీ రిజిస్టర్, పిటిషన్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలో నమోదవుతున్న గ్రేవ్ కేసులు, దర్యాప్తులో ఉన్న కేసులు, పెండింగ్ ట్రయల్ కేసులకు సంబంధించిన సీడీ ఫైళ్లను ఎస్పీ పరిశీలించారు. గ్రేవ్ కేసులు, పోక్సో కేసుల్లో నిందితులకు చట్టపరంగా శిక్షలు పడే విధంగా నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని సూచించారు. ప్రతి కేసులో నిర్దేశిత ఎస్ఓపి ప్రకారం దర్యాప్తు కొనసాగించాలని, దర్యాప్తులో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేసుల దర్యాప్తులో ఎలాంటి లోపాలకు తావులేకుండా ఆధారాల సేకరణ, సాక్షుల విచారణ, కేసు డాక్యుమెంటేషన్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్లను సీఐ తరచుగా తనిఖీ చేస్తూ, సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షించాలన్నారు. రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. ప్రతి నెలా వారికి సంబంధించిన నూతన -మిగతా 2లో

### నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో

## సీసీ కెమెరాల పాత్ర కీలకం

- ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి
- జగిత్యాల ఎస్పీ అశోక్‌కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల / మల్యాల, ఆగస్టు 17 :** ఆధునిక యుగంలో నేరాల నియంత్రణ, కేసుల ఛేదన, ప్రజా భద్రత పరిరక్షణలో సీసీ కెమెరాల వినియోగం అత్యంత కీలకమని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ప్రతి పట్టణం, ప్రతి గ్రామం సీసీ కెమెరాలతో నిండినప్పుడు పోలీసింగ్ మరింత సమర్థవంతంగా మారుతుందన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా మల్యాల గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన 48 నూతన సీసీ కెమెరాలను సోమవారం ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల రక్షణకు, నేరాల అరికట్టడానికి సీసీ కెమెరాలు అమూల్యమైన సాధనాలు అని, ప్రతి వీధి, ప్రతి మూలలా కెమెరాలు అమర్చడం వలన నేరం జరిగిన వెంటనే గుర్తించడం, నిందితులను పట్టుకోవడం చాలా వేగంగా జరుగుతోందన్నారు. ఈ మధ్య కాలంలో మల్యాల పోలీస్ -మిగతా 2లో

### ప్రజావాణి ఫిర్యాదులను

## సత్వరమే పరిష్కరించాలి

- జగిత్యాల కలెక్టర్ బి. సత్యప్రసాద్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 17 :** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 41 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత -మిగతా 2లో

## రామగుండం రైల్వేస్టేషన్లో సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లు నిలపాలి

**-ఎంపీ గడ్డం వంశీ కృష్ణ రైల్వే శాఖ మంత్రికి వినతి పత్రం**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 17 :** పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో ఉన్నటువంటి రైల్వే స్టేషన్ మంచిర్యాల పెద్దపల్లి రైల్వే స్టేషన్ లో అమృత్ భారత్ రైళ్లను నిలుపుదల చేయాలని అంతే కాకుండా పెద్దపెల్లి పార్లమెంటు పరిధిలోని రైల్వే స్టేషన్లలో రామగుండం మంచిర్యాల బెల్లంపల్లి పెద్దపల్లిలో సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ లను నిలుపుదల చేయాలని మరియు కొలనూరు రవీంద్ర ఖని రైల్వే స్టేషన్ లో ఎక్స్‌ప్రెస్ రైళ్ళను నిలుపుదల చేయాలని మందమరి రేచ్నిన్ రోడ్లో సింగరేణి ఎక్స్‌ప్రెస్ ను నిలుపుదల చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవి తో మాట్లాడి చర్చించి వారికీ వినతి పత్రం అందజేసినారు కేంద్ర రైల్వే శాఖ మంత్రి వారు వెంటనే స్పందించి సూపర్ ఫాస్ట్ మరియు ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆ యొక్క రైల్వే స్టేషన్లో నిలుపుదలకు కృషి చేస్తానని వారు ఎంపీ గడ్డం వంశీకృష్ణకి తెలియపరిచినారు. ఎంపీ చొరవతో మంచిర్యాల పెద్దపల్లి రైల్వేస్టేషన్లో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ ధన్ బాద్ నుండి కోయంబత్తూర్ మరియు చర్లపల్లి నుండి గొర్కపూర్ కు వేళ్లే రైళ్లను స్టాపేజీ ఇచ్చి నందుకు కేంద్ర రైల్వే శాఖ మంత్రికి ప్రత్యేకమైన ధన్యవాదములు మరియు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డశీ వంశీ కృష్ణ అమృత భారత్ రైళ్ళను మంచిర్యాల,పెద్దపెల్లి రైల్వే స్టేషన్‌లో నిలుపుదలకు కృషి చేసినందుకు వారికి పెద్దపల్లి పార్లమెంటు ప్రజల తరపునమరియు సికింద్రాబాద్ డివిజన్ ప్రయాణికుల తరపున ప్రత్యేకమైనటువంటి ధన్యవాదములు తెలుపుతున్నాము.

## కొండగట్టు వద్ద ఆర్టిసి బస్సు..

**మొదటి పేజీ తరువాయి...**కలెక్టర్ రాజగౌడ్ మాట్లాడుతూ కరీంనగర్ డిపోకు చెందిన ఆర్టిసి బస్సు కరీంనగర్ నుండి నిజామాబాద్ వెళ్తున్న క్రమంలో సోమవారం సాయంత్రం కొండగట్టు స్టేజి దాటిన తర్వాత మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న లారీ ఆర్టిసి బస్సును ఢీకొట్టిందని తెలిపారు. బస్సులో 50 మంది ప్రయాణిస్తున్నారని, అందులో 20 మందికి గాయాలు కాగా ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

## ప్రజావాణి ఫిర్యాదులను...

**మొదటి పేజీ తరువాయి...** అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇక నుండి జిల్లా అధికారులు అన్ని ఫైల్స్ ఈ ఆఫీసు ద్వారా మాత్రమే పంపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు బి. ఎస్. లత, బి. రాజ గౌడ్, జిల్లా రెవెన్యూ అధికారి ప్రసాద్, సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## విజిబుల్ పోలీసింగ్‌పై...

**మొదటి పేజీ తరువాయి...** సమాచారాన్ని సేకరించి రికార్డుల్లో నమోదు చేయాలని ఆదేశించారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ప్రజలకు సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలు, వివిధ సామాజిక అంశాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాధాన్యతను ప్రజలకు వివరించి, నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల ఉపయోగాన్ని తెలియజేస్తూ గ్రామాల్లో ఎక్కువ సంఖ్యలో కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రజలను ప్రోత్సహించాలని తెలిపారు.నేరాల నియంత్రణలో విజిబుల్ పోలీసింగ్, సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, మాదకద్రవ్యాల నిర్మూలన, రోడ్డు భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో సంబంధిత శాఖలతో సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా మల్యాల సర్కిల్ కార్యాలయ ఆవరణలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డీఎస్పీ రవికుమార్, సీఐ రాజ్ కుమార్, డీసీఆర్ బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సైలు సందీప్, నరేష్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దొంగల ఆటకు చెక్ పెట్టిన నిర్మల్ పోలీసులు

**మొదటి పేజీ తరువాయి....** సంబంధించిన చోరీ సొత్తును రికవరీ చేశారు. నిర్మల్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మహాదేవ్‌పురం, శాస్త్రినగర్, సోఫీనగర్,గొల్లపేట్,బంగల్‌పేట్ తదితర ప్రాంతాల్లో జరిగిన ఇంటి దొంగతనాలు, కాపర్ వైర్ చోరీలు, ఆలయ చోరీలకు సంబంధించిన కేసులు, కొట్ల-కె గ్రామంలోని రామాలయంలో చోరీ కేసు,కొరిటికల్ గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయ చోరీ కేసు, సారంగాపూర్ పరిధిలో రెండు ఆలయ చోరీ కేసుల ఛేదన,లోకేశ్వరం పరిధిలో ఆలయ చోరీ కేసు ఛేదన,లక్ష్మణచాంద పరిధిలో ఆలయ చోరీ కేసు ఛేదన మరిన్ని ఆధారాలను సేకరించి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.నిర్మల్ టైగర్స్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసిన అనంతరం గత 10 రోజుల్లో నిర్మల్ టౌన్, నిర్మల్ రూరల్ పరిధిలో దొంగతనాలకు సంబంధించిన పలు కేసులను పోలీసులు వేగంగా ఛేదించి, నిందితులను అరెస్ట్ చేసి చోరీ సొత్తును రికవరీ చేశారు. నిర్మల్ రూరల్ పరిధిలో రాగి వైర్ చోరీ కేసులో ముగ్గురిని అరెస్ట్ చేసి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. బర్కత్‌పురా హౌస్ బ్రేకింగ్ కేసులో నలుగురు నిందితులను అరెస్ట్ చేసి బంగారు, వెండి ఆభరణాలను రికవరీ చేశారు. షట్టర్ లిఫ్టింగ్ కేసులో 15 కిలోల రాగి వైర్‌ను రికవరీ చేశారు. మొబైల్ ఫోన్ చోరీ కేసును కేవలం 24 గంటల్లో ఛేదించి నిందితుడిని గుర్తించారు. పల్సర్ బైక్ చోరీ కేసులో నిందితుడిని గుర్తించి బైక్‌ను రికవరీ చేశారు. చోరీ జరిగిన ప్రాంతాల్లోని సీసీ కెమెరా ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు, సాంకేతిక ఆధారాలు, నిందితుల కదలికలు, గత నేరాల వివరాలను విశ్లేషించి వారి ప్రమేయాన్ని పోలీసులు గుర్తించారు. వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన కేసులను పరస్పరం అనుసంధానిస్తూ దర్యాప్తు చేపట్టడంతో నిందితుల ప్రమేయం వెలుగులోకి వచ్చింది. ఇప్పటికే 16 కేసుల్లో చోరీ సొత్తును రికవరీ చేయగా, మిగిలిన కేసులకు సంబంధించి కూడా దర్యాప్తు కొనసాగుతోంది. వరుసగా జరిగిన దేవాలయ చోరీలు, హౌస్ బ్రేకింగ్ కేసులను ఛేదించి నిందితులను పట్టుకోవడంతో పాటు చోరీ సొత్తును రికవరీ చేయడంలో పోలీసు బృందాలు సమన్వయంతో పనిచేశాయని ఏఎస్పీ పేర్కొన్నారు.దొంగతనాల నియంత్రణకు ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, దేవాలయాలు, ఇళ్లు, దుకాణాలను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఈ కేసులను ఛేదించడంలో కృషి చేసిన భైంసా ఏఎస్పీ.సాయి కిరణ్, డిఎస్పీ శ్రీనివాస్, సీఐలు కృష్ణ, సమ్మయ్య, ఎస్.ఐ.లు లింబాద్రి, గణేష్, శ్రీకాంత్, ఎస్.కె.గఫార్, హెడ్ కానిస్టేబుల్ జగన్ సింగ్, కానిస్టేబుళ్ళు తిరుపతి, సతీష్ లను ఎస్పీ.జానకి షర్మిలఅభినందించారు.

# నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

**మొదటి పేజీ తరువాయి...**స్టేషన్ పరిధిలో జరిగిన దొంగతనం కేసులో సీసీ కెమెరాలు నిందితున్ని గుర్తించి అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే జగిత్యాల ,మెట్ పల్లి, ధర్మపురి, కోరుట్ల, మల్యాలలో పెద్ద మొత్తంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు వలన దొంగతనాలు, చోరీలు, గొడవలు, రోడ్డు ప్రమాదాలు వంటి ఘటనల్లో నిందితుల కదలికలు రికార్డ్ అయి పోలీసులు వెంటనే గుర్తించి అరెస్టులు, కోర్టులో నిందితులకు శిక్షలు పడటం జరిగిన అనేక ఉదాహరణలు న్నాయన్నారు. ప్రజలు తమ ఇళ్లకు, వ్యాపార సంస్థలకు, అపార్ట్‌మెంట్లకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే వ్యక్తిగత భద్రతతో పాటు సమాజ భద్రత కూడా బలోపేతం అవుతుందని సూచించారు. ప్రత్యేకంగా ప్రధాన రహదారులు, క్రాస్ రోడ్లు, బిజీ సెంటర్లు, మార్కెట్ ఏరియాల్లో కెమెరాల ఏర్పాటు తప్పనిసరి అవసరమని తెలిపారు.కొత్తగా మల్యాల లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన గ్రామ పంచాయతీ పాలక మండలిని, ప్రజా ప్రతినిధులను ఎస్పీ అభినందించారు. ఇదే స్ఫూర్తితో మల్యాల పరిసర ప్రాంతాల ప్రజలు కూడా ముందుకు రావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్యాల సీఐ రాజ్ కుమార్, ఎస్ఐ సందీప్, గ్రామ సర్పంచ్ బోట్ల జయ ప్రసాద్, ఉప సర్పంచ్ కట్కం వినయ్, వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అక్కసుతోనే జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై కుట్రలు

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 17 :** రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే కాంగ్రెస్ నాయకుడు గూడూరి స్వామి రెడ్డి ఉద్దేశపూర్వకంగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై కేసులు వేసి వేధింపులకు గురిచేస్తున్నారని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జర్నలిస్టుల న్యాయమైన హక్కుల పరిరక్షణ కోసం హుజురాబాద్ పట్టణంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షా శిబిరాన్ని సందర్శించిన బండ శ్రీనివాస్ వారికి సంపూర్ణ సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. సుమారు రెండు దశాబ్దాలుగా నివేశన స్థలాల కోసం జర్నలిస్టులు పోరాటం చేశారన్నారు.

# బీజేపీకి వ్యతిరేకంగా దళితులు సంఘటితం కావాలి

**చురకలు విలేఖరి,కరీంనగర్,ఆగస్ట్ 17 :** బీజేపీకి వ్యతిరేకంగా దళితులు సంఘటితం కావాలి.ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణదళితుల పట్ల బీజేపీ అనుసరిస్తున్న వివక్ష, అణచివేత విధానాలను వ్యతిరేకిస్తూ దళితులంతా సంఘటితం కావాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ఖర్గేకు జరిగిన అవమానానికి నిరసనగా కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం కరీంనగర్‌లో నిర్వహించిన ధర్నాలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు, పార్లమెంట్‌లో కాంగ్రెస్ పక్ష నేత మల్లికార్జున ఖర్గేకు జరిగిన అవమానానికి నిరసగా సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఎస్సీ సెల్ జిల్లాశాఖ అధ్యక్షుడు కొరివి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి




ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మల్లికార్జున ఖర్గే కు జరిగిన అవమానాన్ని తేలికగా తీసుకోవద్దని, దళితుల ఆత్మాభిమానం, అస్థిత్వంపై జరిగిన దాడిగా భావించాలన్నారు. దళితులను అవమానించడం కమలనాధులకు కొత్తేమీ కాదని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను మొదలుకొని మల్లికార్జున ఖర్గే వరకూ కొనసాగిందన్నారు. ఇక ముందు ఈ వివక్ష కొనసాగకుండా ఉండేందుకు కేంద్రంలో బీజేపీ మెడలు వంచాల్సిన అవసరం ఉందన్నారు. కపట నాటకాలు ఆడుతున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్,సంఘ్ పరివార్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. రాజ్యాంగ విలువలకు బీజేపీ పాతరేస్తూ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాదం కల్పిస్తున్నదని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విమర్శించారు. దేశంలో మతోన్మాద, విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా దళితులు, బడుగు బలహీన వర్గాలు, మైనారిటీలు, ప్రజాస్వామ్యవాదులు ఐక్యంగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల మధ్య మతం, కులం పేరుతో చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందే శక్తులను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశ్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బీజేపీకి బుద్ధిచెప్పాల్సిన అవసరం ఉందన్నారు. అంబేడ్కర్ ను అమిత్ షా అవమానించగా, తాజాగా మల్లికార్జున ఖర్గేను కమలనాధులు అవమానించారన్నారు. మహనీయులను సైతం అవమానాలకు గురిచేస్తున్నారని, ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న మహనీయుల ఫొటోలను కూడా మాయం చేస్తున్నారని ఆయన విమర్శించారు. మల్లికార్జున ఖర్గే పాల్గొన్న వేదికను గంగాజలాలతో శుద్ధి చేయడం ద్వారా అంటరాని తనాన్ని రుజువు చేశారని ఆయన పేర్కొన్నారు.బీజేపీ అవలంబిస్తున్న విధానాలు, వైఖరికి నిరసనగా దళితులంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు.

## బీడీ కార్మికులు వృద్ధులకు పెన్షన్లు ఇవ్వాలి

**-జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు డిమాండ్**



**చురకలు ప్రతినిధి కోరుట్ల ఆగస్టు 17 :** బీడీ మహిళా కార్మికులు వృద్ధులకు పెన్షన్లు మంజూరు చేయాలని కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కోరుట్ల పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి కొత్త బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తాకు చేరుకున్నారు. అక్కడ నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పాల్గొని మాట్లాడారు. అర్హులైన బీడీ మహిళా కార్మికులు వృద్ధులకు వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పేద కుటుంబాలకు అండగా నిలిచే కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ పథకాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో మహిళలు, వృద్ధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులకు సత్వరమే పరిష్కారం చూపాలి

**-ఎంపీడీఓ వెంకటప్రసాద్**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 17 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ధరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని మండల ప్రజావాణి అధికారి ఎంపీడీఓ వెంకటప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వివిధసమస్యలపై 14 దరఖాస్తులు వచ్చాయని, అర్జీలను పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు అందజేసినట్లు తెలిపారు. ప్రజా సమస్యలపరిష్కారానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, శేఖర్తోపాటు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి సంక్షేమ పథకాలు భారమైనాయా..?

**-రోడ్డుపై బైఠాయించిన బీడీ కార్మికులు**



**చురకలు విలేకరి, మల్లాపూర్, ఆగస్టు 17 :** ప్రభుత్వానికి నిరుపేదలకు సంక్షేమ పథకాలు భారమైనాయా అంటూ బీడీ కార్మికులు, బిఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలో భారత మాత కూడలి వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మికులకు, వృద్ధులకు కొత్త పెన్షన్లు అందించడంతో పాటు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపిడివో అలువల శ్రీకాంత్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్ మాజీ జడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, పట్టణ శాఖ అధ్యక్షుడు బండి లింగస్వామి గౌడ్, ముద్దం శరత్, ఆయా గ్రామాల బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడంబరంగా నాగుల చవితి వేడుకలు

**-పుట్టల వద్ద పాలు పోసి మొక్కులు చెల్లించుకున్న భక్తులు**

**-ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు**

**-శ్రావణ సోమవారం సందర్భంగా నాగదేవతల ఆరాధన**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఆగస్టు (17) :** శ్రావణ మాసంలోని అత్యంత పవిత్రమైన పర్వదినాల్లో ఒకటైన నాగుల చవితిని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని గోదుర్, తిమ్మాపూర్,తిమ్మాపూర్ తండ, యామపుర్,ఫకిర్ కోండాపుర్, వేములకుర్తి,బర్దిపుర్,ములరాంపుర్, ఎర్దండి,కోమటికోండపుర్, వర్షకోండ, డబ్బ,ఎర్రపుర్,అమ్మకపేట్, ఇబ్రహింపట్నం,కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామాల్లో భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక వాతావరణంలో సోమవారం నిర్వహించారు. మెదటి శ్రావణ సోమ వారం కావడంతో పండుగకు మరింత విశిష్టత చేకూరింది. తెల్లవారుజాము నుంచే మహిళలు,యువతులు, కుటుంబ సభ్యులు పుట్టల వద్దకు చేరుకుని నాగదేవతలకు పాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో నాగదేవతలను ప్రకృతి పరిరక్షణకు ప్రతీకగా భావిస్తూ ఆరాధించే సంప్రదాయం అనాదిగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో భక్తులు నాగదేవతల అనుగ్రహం కోసం ఉపవాస దీక్షలు పాటించి,పుట్టల వద్ద దీపాలు వెలిగించి,పసుపు,కుంకుమల తో పూజలు చేశారు. కుటుంబ సుఖ శాంతులు,సంతానాభివృద్ధి,పంటల సమృద్ధి,ఆరోగ్య ఐశ్వర్యాలు కలగాలని ప్రార్థించారు. నాగుల చవితి సందర్భంగా గ్రామాల్లోని శివాలయాలు, నాగదేవత ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాల్లో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, సహస్రనామ పూజలు నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో పూజలు నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా గ్రామలలో పలువురు దాతలు, యువకుల సంఘాలు భక్తులకు ఉచితంగా ఆవు పాలను పంపిణీ చేశారు. పుట్టల వద్దకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూజా సామగ్రి, తాగునీరు తదితర ఏర్పాట్లు చేశారు. గ్రామాల్లో ప్రతి వీధి పండుగ శోభతో కళకళలాడగా, చిన్నారులు సైతం ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రకృతి, సంప్రదాయం, భక్తి విశ్వాసాల సమ్మేళనంగా నిలిచే నాగుల చవితి పర్వదినం గ్రామీణ సంస్కృతికి అద్దం పట్టిందని పలువురు పెద్దలు పేర్కొన్నారు. గ్రామలకు ఎలాంటి కీడు సోక కుండా ఉండలని పాడి పంటలు సంవృద్ధిగ రావలనీ ప్రత్యేక పుజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో అలయకమిటీ సభ్యులు,ప్రజాప్రతి నిధులు, భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యం

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 17 :** ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా శ్రీ సత్యసాయి సుజల స్రవంతి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాయి స్వస్థ షా హ్యాపినెస్ అర్జెంట్ కేర్ సెంటర్‌ను సోమవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగిత్యాల,మల్యాల మండలాల పరిధి లోని గ్రామాల ప్రజలకు పూర్తిగా ఉచిత అత్యవసర వైద్యసేవలు అందించేందుకు



ఈ కేంద్రం ఎంతో ఉపయోగపడు తుందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో పేద, మధ్యతరగతి ప్రజలకు సకాలంలో వైద్యం అందించడం ద్వారా వారికి ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు పనిచేస్తున్నారని, సేవా సంస్థల సహకారంతో గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలను మరింత విస్తరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే పాలనతో పాటు, ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించే కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని వారు పేర్కొన్నారు. టీ.ఆర్. నగర్, రాజారం గ్రామంతో పాటు జగిత్యాల--మల్యాల పరిధిలోని గ్రామాల ప్రజలు ఈ ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ దినేష్, డీసీసీ అధ్యక్షులు నందయ్య, స్థానిక కౌన్సిలర్ చాంద్ పాషా, రాజారాం సర్పంచ్ రాజు, మార్కెట్ కమిటీ చైర్మెన్ నారాయణ రెడ్డి, సత్య సాయి సుజల స్రవంతి ట్రస్ట్ సభ్యులు, ముఖ్య నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# బీడీ కార్మికులు, వృద్ధులకు పెన్షన్లు మంజూరు చేయాలి

**-మెట్‌పల్లిలో ఎమ్మెల్యే డా. సంజయ్ ధర్నా**



**చురకలు ప్రతినిధి కోరుట్ల ఆగస్టు, 17 :** బీడీ కార్మిక మహిళలకు బీడీ పెన్షన్‌తో పాటు వృద్ధులకు వృద్ధాప్య పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో మెట్‌పల్లిలోని పాత బస్‌స్టాండ్ ప్రాంగణంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ మాట్లాడుతూ 2014లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ బీడీ కార్మికుల కోసం ప్రత్యేక పెన్షన్ పథకాన్ని ప్రారంభించారని తెలిపారు. దేశంలోనే బీడీ కార్మికులకు ప్రత్యేక పెన్షన్ అందించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. తొలుత రూ. 1,000గా ఉన్న పెన్షన్‌ను అనంతరం రూ. 2,000 కు పెంచారని, ఈ పెన్షన్ ద్వారా బీడీ కార్మిక మహిళలు ఆత్మగౌరవంతో జీవించారని అన్నారు. కేసీఆర్ హయాం లో లక్షలాది మందికి ఆసరా పెన్షన్లు అందించామని, కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ పెన్షన్లను నిలిపివేయ లేదని ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా వితంతువులకు పెన్షన్లు మంజూరు చేయకపోవడం బాధాకరమన్నారు. ఎన్నికల సమయంలో నెలకు రూ. 4,000 పెన్షన్ ఇస్తామని హామీఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, కనీసం గతంలో అందించిన రూ. 2,000 పెన్షన్ అయినా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. బీడీ కార్మికులు,వృద్ధులు, వితంతువులకు పెన్షన్లు అందించి వారి కుటుంబాలకు ఆర్థికభరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని, కేసీఆర్ కిట్ పథకాన్ని తిరిగి ప్రారంభించాలని ఎమ్మెల్యే డా. సంజయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం బీడీ కార్మిక మహిళలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మెట్‌పల్లి ఆర్డీఓకు వినతిపత్రం సమర్పించారు. బీడీ కార్మిక మహిళలు, వృద్ధులు, వితంతువులకు పెన్షన్లు వెంటనే మంజూరు చేసి వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని వినతిపత్రంలో కోరారు.

## సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి




చురకలు విలేకరి, మల్లాపూర్, ఆగస్టు 17 : సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో అలువల శ్రీకాంత్ పేర్కొన్నారు. సోమవారం మొదటిసారిగా నిర్వహించిన ప్రజావాణిలో పలు సమస్యలపై సిరిపూర్ -1, రత్నాపూర్-2, వేంపల్లి-1, వెంకట్రావుపేట-1, మల్లాపూర్-1, రేగుంట-2 మొత్తం 10 మంది దరఖాస్తులను స్వీకరించినట్లు ఎంపీడీవో తెలిపారు.

## ఏఐసిసి అధ్యక్షులు ఖర్గేపై కులవివక్ష..అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్



చురకలు విలేకరి,మెట్‌పల్లి, ఆగస్టు 17 : ఉత్తరాఖండ్లో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రసంగించిన ప్రాంతాన్ని కులం పేరుతో శుద్ధి చేశారనే ఆరోపణలను నిరసిస్తూ మెట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి, అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు ఎం.డి. రైసుద్దీన్ మాట్లాడుతూ ఖర్గేను కులం పేరుతో అవమానించిన బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అత్యున్నత పదవుల్లో ఉన్న దళిత నాయకులకే వివక్ష ఎదురైతే సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బర్ల సూరి, పార్టీ కౌన్సిలర్లు మాసుల ప్రవీణ్, పందిరి రమేష్, ఖాజా అజీమోద్దీన్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు పెంట ప్రణయ్, మెట్ పల్లి పట్టణ జనరల్ సెక్రటరీ జెట్టి లక్ష్మణ్, మార్గం కిరణ్ వైస్ ప్రెసిడెంట్ నేమూరి లవ్ కుమార్, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు



చురకలు విలేకరి, మల్యాల, ఆగస్టు 17 : మల్యాల మండలంలో నాగుల పంచమి వేడుకలను మహిళలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పండుగ సందర్భంగా ఉదయం నుంచే మహిళలు సమీపంలోని పుట్టల వద్దకు చేరుకుని పుట్టలకు పసుపు,కుంకుమతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం పుట్టలకు పాలు పోసి,పూలు సమర్పించి నాగదేవతను భక్తిశ్రద్ధలతో పూజించారు. కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని నాగదేవతను ప్రార్థించారు. పుట్టల వద్ద మహిళల సందడి నెలకొంది. పలు గ్రామాల్లో నాగుల పంచమి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## కొండగట్టులో శ్రావణ మాసం ఐదో రోజు ప్రత్యేక పూజలు

చురకలు విలేకరి, మల్యాల, ఆగస్టు 17 : శ్రావణ మాసం సందర్భంగా కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో సోమవారం ఐదో రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నాగుల పంచమి, తొలి శ్రావణ సోమవారం కావడంతో ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా శ్రీ ఆంజనేయస్వామివారికి ప్రత్యేక అభిషేకం, పంచామృతాభిషేకం, పట్టువస్త్రాలంకరణ, సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం శ్రీ వెంకటేశ్వరస్వామివారి సన్నిధిలో అభిషేకం, సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఒడిబియ్యం సమర్పణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. శ్రావణ మాసం సందర్భంగా ఆలయంలో ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. నాగుల పంచమి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దరి ఎంచుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది.

# విద్యుత్ జెఎసి మహా ధర్నా విజయవంతం చేయాలి

-సమస్యల పరిష్కారానికి మహాధర్నాలో పాల్గొవాలి
-డివిజన్ కార్యాలయం ముందు జేఏసీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణలో
-మెట్ పల్లి డివిజన్ విద్యుత్ శాఖ అధికారి మధుసూదన్



చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఆగస్టు (17) : విద్యుత్ ఉద్యోగులు, కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ పవర్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీ పిఈ జెఏసి) ఆధ్వర్యంలో ఆగష్టు 19 బుధవారం హైదరాబాద్‌లోని విద్యుత్ సౌధ వద్ద నిర్వహించనున్న మహా ధర్నాను విజయవంతం చేయాలని మెట్‌పల్లి డివిజన్ విద్యుత్ శాఖ డీఈ మధుసూదన్ సోమవారం పిలుపునిచ్చారు. మెట్‌పల్లి పట్టణంలోని విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయంలో మహా ధర్నా పోస్టర్‌ను ఆయన జేఏసీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యుత్ శాఖ ఉద్యోగులు, కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ మహా ధర్నాకు ప్రతి ఉద్యోగి బాధ్యతగా హాజరై సంఘీభావం ప్రకటించాలన్నారు. ఉద్యోగులు, కార్మికుల న్యాయమైన డిమాండ్లలో భాగంగా పిఆర్ సి - 2026ను వెంటనే అమలు చేయడం, యూనిఫైడ్ సర్వీస్ రూల్స్ రూపొందించడం, ఖాళీ పోస్టులను భర్తీ చేయడం, పదోన్నతులు కల్పించడం, జీపీఎఫ్ మరియు ఈపిఎఫ్ ఖాతాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడం, పాత పెన్షన్ విధానం అమలు చేయడం, ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన పెండింగ్ అంశాలను పరిష్కరించడం వంటి ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించాలన్నారు. విద్యుత్ రంగ అభివృద్ధికి ఉద్యోగుల సేవలు కీలకమని, వారి సమస్యల పరిష్కారంతోనే సంస్థలు మరింత సమర్థవంతంగా పనిచేస్తాయన్నారు. ప్రభుత్వం ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను అంగీకరించి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో జరిగే మహా ధర్నాకు మెట్‌పల్లి డివిజన్ పరిధిలోని అధికారులు, ఉద్యోగులు, కార్మికులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లి మహాధర్నా ను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మెట్ పల్లి డివిజన్ జేఏసీ చైర్మన్ మునుగురి లక్ష్మణ్, సమల రవీందర్, శ్యామ్, మల్లేష్,ఎండి కరీం,రాజశేఖర్, కొత్తూరు శివకుమార్,ఉడుత రాజశేఖర్, రంజిత్, కొత్తూరు శంకర్,గుజ్జేటి శ్రీధర్, బోయిన్పల్లి అశోక్ ,కమలాకర్ ,మురళి, శ్రీనివాస్ రెడ్డి,లక్ష్మి, రాజమ్మ ,మౌనిక, జిందం శరణ్య,జెఏసి నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీడీ కార్మికుల కోసం రోడ్డు ఎక్కిన బీఆర్ఎస్

-ప్రధాన కూడళ్లలో మహిళలతో కలిసి భారీ ర్యాలీ
-ఇందిరాచౌక్ వద్దధర్నా, ఎంపీడీవోకు వినతిపత్రం
-ధర్నాను శాంతింపజేసిన ఇబ్రహీంపట్నం పోలీసులు



చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఆగస్టు (17) : బీడీ కార్మికులు, వృద్ధులకు పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు రావాల్సిన నిధులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో భారీనిరసన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన బీడీ కార్మికులు, మహిళలు, వృద్ధులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ముందుగా పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని మహిళలు, బీడీ కార్మికులు ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ నినాదాలు చేశారు. బీడీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, వేలాది మంది కార్మికులు పెన్షన్ల కోసం నెలల తరబడి ఎదురు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధాప్య పెన్షన్లు, వితంతు పెన్షన్లు, బీడీ కార్మికుల పెన్షన్ల మంజూరులో తీవ్ర జాప్యం జరుగుతోందని ఆరోపించారు. నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో పేద కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.ఇందిరాచౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. రహదారిపై బైఠాయించి గంటకు పైగా ఆందోళన చేపట్టడంతో కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. బీడీ కార్మికుల కుటుంబాల జీవనోపాధి సంక్షోభంలో పడిందని, సంక్షేమ పథకాల అమలులో జాప్యం వల్ల పేద ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు.ఇబ్రహీంపట్నం ఎస్ఐ నవీన్ కుమార్ పోలీసు సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకుని ఆందోళనకారులతో చర్చించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా శాంతియుతంగా నిరసన చేపట్టాలని సూచించారు. నాయకులతో మాట్లాడి ధర్నాను శాంతింపజేయడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.బీఆర్ఎస్ నాయకులు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవో సిహెచ్ గణేష్‌కు సమర్పించారు. బీడీ కార్మికులు, వృద్ధులకు పెన్షన్లు మంజూరు చేయడం, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ నిధులను వెంటనే విడుదల చేయడం, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడం వంటి అంశాలను వినతిపత్రంలో ప్రస్తావించారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు, బీడీ కార్మికులు, వృద్ధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారు




చురకలు విలేకరి, బీర్పూర్, ఆగస్టు 17 : కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని, ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ మర్చిపోయిందని మాజీ ఎంపిపి మసర్తి రమేష్ అన్నారు. సోమవారం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను వెంటనే అమలు చేయాలని, బిడి కార్మికులు, వృద్ధులకు పెన్షన్లు మంజూరు చేయాలని ఎంపిడివో కార్యాలయంలో బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, దేశంలో ఎక్కడాలేని విధంగా మాజీ సీఎం కేసిఆర్ కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు అమలు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం హైకోర్టు స్టేసాకుతో నిలిపి వేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జితేందర్ యాదవ్, సుభాష్ యాదవ్, ముక్క శంకర్, ప్రవీణ్, ఆడెపు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేతలారా..జర్నలిస్టుల గోడు పట్టదా?

**-హుజురాబాద్‌లో వారం రోజులుగా జర్నలిస్టుల ఆందోళన**
**-పట్టించుకోని అధికార పార్టీ నేతలు**



**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)**

హుజురాబాద్ లోని కేసీ క్యాంపులో పాత్రికేయులకు గత ప్రభుత్వం ఇచ్చిన నివాస స్థలాల విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు గూడూరు స్వామి రెడ్డి కోర్టులో వేసిన కేసు ఉపసంహరించు కోవాలని కోరుతూ.. గత వారం రోజులుగా పాత్రికేయులు ఆందోళన నిర్వహిస్తున్నప్పటికీ.. కాంగ్రెస్ నేతలు మాత్రం పట్టించుకోవడం లేదు. దీనిపై విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రతి చిన్న సమస్యపై, అవసరంలేని సమస్యలపై స్పందించే, ప్రతిపక్ష నేతలపై విమర్శలు గుప్పించే కాంగ్రెస్ నాయకులు.. జర్నలిస్టుల సమస్యలపై మాత్రం స్పందించడం లేదు.గతవారం రోజులు గా స్థానిక ప్రెస్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కాయిత రాములు, కామని రవీందర్ ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలతో,రిలే దీక్షలతో జర్నలిస్టులు ఆందోళనను ఉధృతం చేశారు.టియుడబ్ల్యూ జే,ఐజేయు రాష్ట్ర నాయకులు,జిల్లా బాధ్యులు అయిన.. నగునూరి శేఖర్,గాండ్ల శ్రీనివాస్, బుర్ర సంపత్ గౌడ్ తదితరులు జర్నలిస్టుల ఆందోళనకు సంఘీభావం తెలిపి.. వారికి అండగా ఉంటామని తెలిపారు. అలాగే బి ఆర్ ఎస్ పార్టీ తరపున ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ పాత్రికేయుల ఆందోళనకు సంఘీభావం తెలిపారు.సామాజికవేత్త సబ్బని వెంకట్ దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ప్రజాసంఘాల నేతలు చందుపట్ల జనార్ధన్,వేల్పుల రత్నం తదితరులు రాజకీయాలకు అతీతంగా జర్నలిస్టుల ఆందోళనకు సంఘీభావం ప్రకటించి ప్రత్యక్షంగా పాల్గొంటున్నారు.కానీ కాంగ్రెస్ నేతలు ఇప్పటివరకు జర్నలిస్టులతో మాట్లాడలేదు. నిజానికి కాంగ్రెస్ నాయకుడు స్వామి రెడ్డితో మాట్లాడితే ఆయన కేసును ఉపసంహరించుకునే అత్యంత చిన్న విషయం పట్ల కాంగ్రెస్ నేతలు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారు అన్నది తెలియడం లేదు. ఇది కావాలని కోర్టులో వేసిన కేసుగా పాత్రికేయులు చెబుతున్నారు.హుజురాబాద్‌లో చాలాచోట్ల ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురయ్యాయి.ఆ స్థలాలపై కాంగ్రెస్ నేతలు ఏనాడు నోరు మెదపలేదు. కానీ ప్రభుత్వం న్యాయబద్ధంగా చట్టబద్ధంగా పాత్రికేయులకు కేసి క్యాంపులో నివాస స్థలాలు కేటాయించింది.ఈ స్థలమే కాకుండా కేసి క్యాంపులో ఇంకా చాలా స్థలం ప్రభుత్వ కార్యాలయాలకు ఇతరత్రా అవసరాలకు ఉపయోగించుకునేందుకు అందుబాటులో ఉంది. తమకు ఇష్టం వచ్చిన పనులకు, మైదానానికి, గ్రామ అవసరాలకు అలాంటి భూములు వినియోగించుకునే అవకాశం ఉంది. ఇక్కడ ఉన్న క్వార్టర్లు కూడా అన్ని శిథిలావస్థకు చేరాయి. ఎప్పుడు నేలమట్టమవుతాయో తెలియని పరిస్థితి నెలకొంది.నిజానికి కేసీ క్యాంపులో ఉన్న నీటిపారుదల కార్యాలయాలను ఎప్పుడో ఇక్కడి నుండి ఎత్తేశారు. అయినప్పటికీ జర్నలిస్టులకు కేటాయించిన స్థలాలపైనే కాంగ్రెస్ నాయకుడు స్వామి రెడ్డి దృష్టి పెట్టడం గమనార్హం. కోర్టులో కేసు వేసేందుకు ప్రోత్సహించిన ఆయన తనకు మాత్రమే ఏమీ తెలియదు అన్నట్టుగా వ్యవహరించడం విడ్డూరంగా ఉందని పాత్రికేయులు చెబుతున్నారు. ఈ విషయంపై పాత్రికేయులు ఆయన ఇంటికి వెళ్లి చర్చలు జరిపారు. ప్రభుత్వం రెవెన్యూ శాఖ ద్వారా ఇళ్లపట్టాలు ఇవ్వడంతో పాటు, మున్సిపాలిటీలో పాత్రికేయుల గృహాలకు అనుమతులు కూడా ఇచ్చారు. అలాగే పాత్రికేయులు కూడా ఇంటి పన్నులు చెల్లిస్తున్నారు. పాత్రికేయులంతా దారిద్రరేఖకు దిగువన ఉన్న వారే ఉన్నారు.ఎన్నో ఏళ్ల కల నిజమైందను కున్న వేళ కాంగ్రెస్ నేత స్వామి రెడ్డి పాత్రికేయుల స్థలాలపై కేసు వేయడం తో వారి కుటుంబ సభ్యులు మానసిక ఆందోళనకు గురవుతున్నారు. సమాజ హితం కోసం పనిచేస్తున్న పాత్రికేయుల పై కాంగ్రెస్ నేత కేసులు వేయడం.. జర్నలిస్టులు ఆందోళన చేపట్టడం.. అయినప్పటికీ నియోజకవర్గ నేతలు ఈ విషయాన్ని పట్టించుకోకపోవడం దారుణమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. కొంతమంది కాంగ్రెస్ నేతలు స్వామి రెడ్డి తన మాట వినడం లేదని చెప్తున్నారని, అలాంటప్పుడు ఆయనను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని పలువురు కోరుతున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ.. తన కుటుంబ సభ్యులు అధికార ప్రభుత్వంలో కీలక స్థానాల్లో ఉన్నప్పటికీ ఆయన కాంగ్రెస్ నేతలపై ప్రభుత్వంపై విమర్శలు చేయడాన్ని వారు గుర్తు చేస్తున్నారు. నియోజకవర్గ అధిష్టానాన్ని కూడా ఆయన సవాల్ చేసే విధంగా మాట్లాడుతున్నారని.. ఆయన గతంలో దివంగత నేత కేతిరి సాయి రెడ్డి వర్గంలో ఉన్న వ్యక్తి అని.. అందుకే ప్రస్తుత నేత దివంగత నేత సింగాపురం రాజేశ్వరరావు మనవడు వొడితల ప్రణవ్ మాట వినడం లేదా? అనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. స్వామి రెడ్డి తన వైఖరితో అధిష్టానానికి విలువ లేకుండా చేస్తున్నాడని కాంగ్రెస్ కార్యకర్తలే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా.. కాంగ్రెస్ నేత స్వామి రెడ్డితో కేసు ఉపసంహరింపజేసి పాత్రికేయులకు న్యాయం చేయాలని రాజకీయాలకతీతంగా అన్ని పార్టీల నేతలు ప్రజా సంఘాల నేతలు కోరుతున్నారు.

## బీఆర్ఎస్‌కు షాక్..
## ఫార్వర్డ్ బ్లాక్‌లో చేరికలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 17 :** బీఆర్ఎస్ పార్టీకి షాక్ తగిలింది. పెద్దపల్లి పట్టణం బండారికుంట 19వ వార్డుకు చెందిన మహమ్మద్ షఫీ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి తన యూత్ సభ్యులతో కలిసి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో పట్టణ కన్వీనర్ కుక్క శ్రావణ్ కుమార్ ఆద్వర్యంలో పార్టీలో చేరారు. నాయకులు కొలిపాక శ్రీనివాస్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. శ్రీనివాస్ నాయకత్వంలో పనిచేసేందుకు పార్టీలో చేరినట్లు షఫీ తెలిపారు. ఆయనతో పాటు నవాబ్, ఎండి గౌస్, ఇంతియాజ్‌ఖాన్, ఎండి అహ్మద్, ఎండిసోను,షకీల్,ఆఫీజు, చంద్‌పాషా, నవీద్, హజార్, తదితరులు చేరారు. కార్యక్రమంలో కుక్క కనకరాజు,కుక్క చరణ్, మాచర్ల సాగర్,పేర్క సాయి, నరేష్, శ్రావణ్,సృజిత్, గనీ, విజయ్, శ్రీనాథ్, తిరుమల్, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాటరీ దొంగతనానికి పాల్పడిన వ్యక్తి అరెస్ట్



**చురకలు విలేఖరి వీణవంక ఆగస్టు 17 :** బ్యాటరీ దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని అరెస్ట్ చేసిన ఘటన వీణవంక మండలం ఘన్ముక గ్రామంలో చోటు చేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం ఘన్ముక్ల గ్రామానికి చెందిన గాజుల సమ్మయ్య తన వ్యవసాయ పొలం సొంత ట్రాక్టర్ తో దున్ని ట్రాక్టర్ అక్కడే ఉంచాడు.రెండు రోజుల తరువాత వెళ్లి చూడగా తన ట్రాక్టర్ నుండి బ్యాటరీ తొలగించబడి ఉండటంతో ఈనెల 15న స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసాడు .ఎస్సై ఆవుల తిరుపతి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించగా కొలిపాక శ్రీకాంత్ బ్యాటరీ దొంగిలించినట్లుగా గుర్తించి అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

### పేద ప్రజలకు వరం ....

# నాణ్యమైన చికిత్సకు కేరాఫ్ పెద్దపల్లి జిల్లా ఆస్పత్రి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 17 :** పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి పేద ప్రజలకు వరంగా మారిందని పెద్దపెల్లి జిల్లా ఆసుపత్రి సూపర్డెంట్ కే శ్రీధర్ అన్నారు.పెద్దపల్లి జిల్లాకు చెందిన 23 సంవత్సరాల గర్భిణి మొదటి నెల నుంచే జిల్లా ఆసుపత్రి, పెద్దపల్లిలో క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారు. సదరు గర్భిణికి థ్రాంబోసైటోపీనియా ఉన్న కారణంగా, గర్భధారణ ప్రారంభం నుంచే ప్లేట్లెట్ కౌంట్ తక్కువగా ఉండి సుమారు 50,000 వరకు ఉన్నాయి.ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని,వైద్యులు ప్రతి నెలా పరీక్షలు నిర్వహిస్తూ, అవసరమైన జాగ్రత్తలు మరియు చికిత్స అందిస్తూ గర్భధారణను పర్యవేక్షించారు. సోమవారం ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కే శ్రీధర్ సూచనలతో మరియు వారి పర్యవేక్షణలో అవసరమైన విధంగా ప్లేట్లెట్లు ఎక్కించి,సురక్షితంగా ప్రసవం నిర్వహించడం జరిగింది. ప్రస్తుతం తల్లి మరియు శిశువు ఇద్దరూ క్షేమంగా ఉన్నారు.అధిక ప్రమాద గర్భధారణ అయినప్పటికీ, సమయాను కూలమైన పర్యవేక్షణ,అవసరమైన చికిత్స మరియు సమన్వయంతో సురక్షితమైన ప్రసవం నిర్వహించ గలిగాము. మరియు పెద్దపల్లి జిల్లా ఇందారం గ్రామానికి చెందిన 37 సంవత్సరాల మహిళ గత కొంతకాలం గా తీవ్రమైన ఆస్టియో ఆర్థ్రైటిస్ కారణం గా తీవ్రమైన నొప్పి, నడవడంలో ఇబ్బందితో బాధపడు తున్నారు. వైద్య పరీక్షల్లో ఆమెకు హిప్ జాయింట్‌లో తీవ్రమైన సమస్య ఉన్నట్లు గుర్తించడం జరిగినది.సదరు మహిళకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి ,హిప్ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్స చేయాలని వైద్యులు నిర్ణయించారు.ఈ మేరకు సోమవారం జిల్లా ఆసుపత్రి,పెద్దపల్లిలో హిప్ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించడం జరిగినది.ఈ రెండు శస్త్ర చికిత్సలలో ఆర్థోపెడిషన్లు డాక్టర్ కుమార్‌గౌడ్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ మేఘన, డాక్టర్ వినయ్ కుమార్, గైనకాలజిస్టు డాక్టర్ రవళిక మరియు అనేసస్తేషియా డాక్టర్ స్వాతి గారు పాల్గొన్నారు. ఈ విజయవంతమైన శస్త్ర చికిత్సలలో పాల్గొన్న వైద్య బృందాన్ని ఓటి సిబ్బందిని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కే శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా ప్రజ లందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న నవజాత శిశు కేంద్రం సేవలు, 2 డి ఎకో సేవలు, ఆధునిక పరిజ్ఞానంతో కూడిన లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు, యూరాలజీ సేవలు మరియు రూట్ కెనాల్ సేవలను ఉపయోగించు కోవాలని, మరియు ఈ సేవలలో ఏవైనా ఇబ్బందులు ఎదురైనచో నేరుగా సూపరింటెండెంట్ గారిని కలవచ్చు అని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# నాగారం గ్రామ పరిధిలో మద్యం, డ్రగ్స్‌కు పూర్తి నిషేధం

**-సెప్టెంబర్ 1 నుంచి అమలు... ఉల్లంఘిస్తే రూ.50 వేల జరిమానా**



**చురకలు ప్రతినిధి, మంథని, ఆగస్టు 17 :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం నాగారం గ్రామ పంచాయతీ పరిధిలో మద్యం దుకాణాలు, డ్రగ్స్ అక్రమ విక్రయాలపై గ్రామ సభ కఠిన నిర్ణయం తీసుకుంది. ఇటీవల జరిగిన గ్రామ సభ సమావేశంలో తీసుకున్న తీర్మానం ప్రకారం సెప్టెంబర్ 1, 2026 నుంచి గ్రామపరిధిలో ఎటువంటి మద్యం దుకాణాలను ఏర్పాటు చేయ డానికి అనుమతి లేదు.అలాగే అనుమతి లేకుండా డ్రగ్స్ రవాణా,అమ్మకం, వినియోగాన్ని పూర్తిగా నిషేధిస్తున్నట్లు పంచాయతీ ప్రకటించింది.ఈ ఆదేశా లను ఉల్లంఘించి మద్యం దుకాణాలు నిర్వహించినా, డ్రగ్స్ విక్రయించినా రూ.50,000 జరిమానా విధించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని స్పష్టం చేశారు. మద్యం, డ్రగ్స్ అక్రమ విక్రయాల గురించి సమాచారం ఇచ్చిన వారికి జరిమానా మొత్తంలో నుంచి రూ.5,000 ప్రోత్సాహక నగదు ఇస్తామని పంచాయతీ తెలిపింది. గ్రామంలో శాంతిభద్రతలు, ప్రజారోగ్యం మరియు మంచి వాతావరణాన్ని కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని మంథని పోలీస్ స్టేషన్లో, ఎక్సైజ్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు నాగారం సర్పంచ్ బెల్లంకొండ శ్రీదేవి సత్యనారాయణ రెడ్డి పంచాయతీ కార్యదర్శి బి.రాజు,ఉప సర్పంచ్ ఎరుకల లలిత,వార్డు సభ్యులు బూడిద శ్రీకాంత్ దాసరి రవీందర్ జక్కుల భాగ్యలక్ష్మి బూడిద తిరుపతి తోకల శైలజ అనసూయ సత్యమ్మ ఎరుకల రాజశేఖర్ ఎరుకల జ్యోతిలు పేర్కొన్నారు.గ్రామస్తులందరూ ఈ నిబంధనలకు సహకరించాలని వారు కోరారు.



## తెలంగాణలో బిజెపిని బలోపేతం చేయాలి

**-బిజెపి ఇన్చార్జి తరుణ్ చూగ్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 17 :** తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని పూర్తిస్థాయిలో బలోపేతం చేయాలి అని భారతీయ జనతా పార్టీ కేంద్ర కార్యాలయ ఇన్చార్జి తరచు అన్నారు. ఈ మేరకు సోమవారం కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్మికశాఖ కో కన్వీనర్ బద్రి దేవేందర్ తరుణ్ చూగ్ బాధ్యతలు స్వీకరించినందుకుగాను మర్యాదపూర్వకం గా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ మరింత బలోపేతం చేయడంలో దేశవ్యాప్తంగా సంస్థ గత వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీసుకెళ్లడంలో ప్రతిఒక్కరికి పాత్ర అవసరమని తరుణ్‌చూగ్ అన్నారు. కార్యకర్తలు నాయకులతో సమన్వయంగా చేస్తూ పార్టీ సంస్థ గత ని నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయాలని స్పష్టం చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల వరకు పార్టీని మరింత బలోపేతం చేసి తెలంగాణలో జెండా ఎగురవేయాలని సూచించారు.

## గోపాల్‌పూర్‌లో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (మంథని) ఆగస్టు 17 :** మంథని మండలం గోపాల్ పూర్ గ్రామంలోని ఐదో వార్డ్ మెంబర్ కొప్పుల రాఘవ పటేల్ 25 లక్షల సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు నిధులు మంజూరు కావడంతో సోమవారం కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు ఆదేశాల మేరకు గ్రామ అభివృద్ధి,పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా నిధులు మంజూరు కావడంతో గ్రామంలో పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేడ రాజయ్య, ఉప సర్పంచ్ దాసరి రమాదేవి వార్డు సభ్యులు సుంకరి రవి, జంగం సుమన్,పద్మ,సరిత సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొప్పుల భూమయ్య, చంద్రు రాజమల్లు,రాజయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ ఇనిస్టిట్యూట్ ప్రారంభోత్సవం చేసిన మార్కెట్ చైర్మన్ సాభేరా బేగం



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట ఆగస్టు 17 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కలీమ్ కమర్షియల్ కాంప్లెక్స్‌లో ఎస్ కె మోయిజ్ కంప్యూటర్ ఇన్స్టిట్యూట్‌ను మార్కెట్ కమిటీ చేర్మన్ ఎస్.కె సాబేర బేగం స్థానిక సర్పంచ్ ఎలగందుల నర్సింలతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చేర్మన్ ఎస్.కె సాబేర బేగం మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో కంప్యూటర్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేసి జిరాక్స్ కలర్ జిరాక్స్ డిటిపి వర్క్స్,నోటరీ లామినేషన్ సౌకర్యం కల్పిస్తున్న నిర్వహాకులు ఎస్ కె మోయిజ్‌ను చైర్మన్ సాబేరా బేగం అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్ రెడ్డి, ఉప సర్పంచ్ బందారపు బాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ గిరిధర్ రెడ్డి,ఎస్ కే సాహెబ్,బండారి బాల్ రెడ్డి నంది కిషన్, చేన్ని బాబు, రాజేశం గుప్తా అజీజ్ భాయ్,మర్రి శ్రీనివాస్ రెడ్డి మైనారిటి మండల అద్యక్షులు షాదుల్లా బాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ధాన్యాన్ని మాయం చేసిన రైస్ మిల్లర్

**-అధికారుల ఫిర్యాదుతో వెలుగులోకి వస్తున్న మిల్లర్ల బాగోతం**

**-పోలీసుల అదుపులో ఇద్దరు మిల్లర్లు**

**-వివరాలను వెల్లడించిన డిసిపి భూక్య రామ్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (సుల్తానాబాద్), ఆగస్టు 17 :** మండలంలో అధికంగా వెలసిన రైస్ మిల్లర్ల అవినీతి బాగోతం అధికారుల ఫిర్యాదుతో ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి అక్రమాలకు పాల్పడుతూ కోట్లాది రూపాయల దుర్వినియోగం పాల్పడ్డ మిల్లర్ల నిజ స్వరూపం తేటతెల్లమవుతుంది. గతంలో ఓ రైస్ మిల్లర్ కోట్లాది రూపాయల ప్రభుత్వ ధాన్యాన్ని కాజేసి జైలు జీవితం అనుభవిస్తుంటే తాజాగా మరో రైస్ మిల్లర్ అక్రమం వెలుగులోకి వచ్చింది. సోమవారం సుల్తానాబాద్ సర్కిల్ కార్యాలయంలో పెద్దపల్లి డిసిపి భూక్య రామ్ రెడ్డి, ఏసిపి గజ్జి కృష్ణ తో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. మండలం లోని సుగులాంపల్లి గ్రామంలో గల లక్ష్మి రైస్ మిల్ కు 2023, 24 సంవత్సరం లో కష్టం మిల్లింగ్ కు ప్రభుత్వం ధాన్యం 10, 015, 636 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అప్పగించామని తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ పెద్దపల్లి జిల్లా మేనేజర్ ముప్పిడి శ్రీకాంత్ పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. కానీ మిల్లర్ ప్రభుత్వానికి అందించాల్సిన 6,6 62. 880 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అందించాల్సి ఉండగా మిల్లర్ 1, 577.2 89 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అందించారని వివరించారు. నగదు రూపంలో 64. 872 మెట్రిక్ టన్నుల పరిమాణంలో స్వీకరించారని తెలిపారు. బకాయి 5,020, 719 మెట్రిక్ టన్నులు ఉందని దుర్వినియోగం అయిన ధాన్యం 7,4 93. 610 మెట్రిక్ టన్ను లని దాని విలువ 24 కోట్ల 18 లక్షల 59 వేల70 రూపాయలు ఉంటుందని వివరించారు. ప్రభుత్వ ధాన్యాన్ని కస్టమ్ మిల్లింగ్ కోసం అప్పగించి, దానికి అనుగుణంగా సీఎంఆర్ బియ్యాన్ని ప్రభుత్వానికి అందించకుండా, ధాన్యాన్ని లెక్కల్లో చూపకుండా దారి మళ్లించిన ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి, ఇద్దరు నిందితులను సోమవారం ఉదయం 10:00 గంటలకు అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. నిందితులు వల్లం పట్ల గ్రామం, ఇల్లంతకుంట మండలం, సిరిసిల్ల జిల్లాకు చెందిన ఏ 1 మధు తో పాటు ఏ 2 రవీందర్ రెడ్డి నీ అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు వివరించారు. కేసు చేదించేందుకు ఏసిపి కృష్ణ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ సీఐ పొన్నమనేని రంజిత్ రావు, ఎస్సై చంద్ర కుమార్ లు విశేషంగా కృషి చేశారని వారికి రివార్డులు అందించడంలో తెలిపారు ప్రభుత్వం తరఫున రివార్డులు వచ్చేలా రికమండు చేసినట్లు వివరించారు. సమాజంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు

**-పుట్టల్లో పాలుపోసి భక్తిని చాటుకున్న మహిళలు**



**జగిత్యాల ప్రతినిది ఆగస్టు 17 :** జగిత్యాల జిల్లాలో సోమవారం నాగుల పంచమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మహిళలు తెల్లవారుజామునే తలంటూ స్నానాలు ఆచరించి ఇంట్లో ప్రత్యేక పూజలు చేసి పుట్టల వద్దకు చేరుకుని నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుట్టల్లో పాలు పోసి, పసుపు, కుంకుమ సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. జగిత్యాల పట్టణంలోని మోతే రోడ్డులోని పుట్ట, విద్యానగర్, చిలుకవాడ, పోచమ్మ వాడ, శివాలయం,ధరూర్ క్యాంపు, వాణినగర్, కృష్ణనగర్ తదితర ప్రాంతాల్లోని పుట్టల వద్దకు చేరుకున్న మహిళలు వెంట తెచ్చుకున్న పుట్నాలు, పసుపు, కుంకుమలు చెల్లి, కొబ్బరికాయ కొట్టి, నాగదేవతకు పాలు పోసి తమ కుటుంబాలను చల్లగా చూడాలని వేడుకున్నారు. పుట్టల వద్ద మహిళలు బారులు తీరి కనిపించగా సందడి నెలకొంది. అలాగే చందయ్యాపల్లె, బుగ్గారం, చిన్నపూర్,రామన్నపేట, మల్యాల, పోతారం, కల్లెడ, బతికేపల్లి, గొల్లపల్లి, కొడిమ్యాల,పెగడపల్లి, సారంగాపూర్,ధర్మపురి,కోరుట్ల, వెల్గటూరు,మేడిపల్లి, రాయికల్, పొలాస జగిత్యాల రూరల్,అర్బన్, సూర్య ధన్వాంతారి ఆలయం తదితర మండలా ల్లోని గ్రామాల్లో మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమాల్లో పొలాస లలితమాత ఆలయ ఫౌండర్ చైర్మన్ చెల్లం స్వరూప,అయిల్నేని స్వప్న, ఊటూరి కళ్యాణి, ఎన్నం మంజుల, ఎడమల రాజ్యలక్ష్మి, నాగిశెట్టి అపర్ణ, బొడ్డు వనిత, జిల్లపెల్లి శారద, గోపతి స్వప్న, గొల్ల లక్ష్మి, పెండ్యాల సుజాత,రాచర్ల నర్సమ్మ,తాటిపర్తి రోహిత,గోపిరాణి, లత, అయిల్నేని శిరీష,శైలజ, విజయ, గోపు సునీత, వంచ లక్ష్మి, భారతి,బోరగల్ల లావణ్య, మాదేసి శిరీష,అర్చన,మంజుల , మధురిమ, లావణ్య, రోజా,కవిత, పద్మారెడ్డి,దాసరి రజనీ,ఎక్కల్ దేవి వెంకట్ శోభా, భాగ్య, కరుణ, తదితరులు పుట్టలో పాలు పోసి నాగదేవతకు పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాలు, పుట్టల వద్ద భక్తులతో సందడి నెలకొంది.

# నిరంజన్ రెడ్డికి అభినందనల వెల్లువ



**చురకలు క్రైమ్ ప్రతినిధి, కరీంనగర్, ఆగస్టు 17 :** కరీంనగర్ సీఐ అనుముల నిరంజన్ రెడ్డికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. నక్సల్స్ కార్యకలాపాలు నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడిలో విశేష కృషి చేసిన ఆయన ఇండియన్ పోలీస్ మెడల్ అందుకున్నారు. ఆగస్ట్ 15న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి చేతులమీదుగా మెడల్ అందుకున్న నేపథ్యంలో ఆయనను పలువురు అభినందించారు.

**కంగ్రాట్స్: సీపీ గౌష్ ఆలం**

సోమవారం కరీంనగర్ సీపీ గౌష్ ఆలంను రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి కలిశారు. విధి నిర్వహణలో ధైర్య సహాసాలు ప్రదర్శించిన సీఐ నిరంజన్ రెడ్డి అందించిన సేవలు ఆదర్శప్రాయమన్నారు. ఇండియన్ పోలీస్ మెడల్ అందుకోవడం కరీంనగర్ కమిషనరేట్ కే గర్వకారణం అని అన్నారు. పోలీస్ విభాగంలో శ్రమించి పని చేసిన వారికి గుర్తింపు ఎప్పటికైనా లభిస్తుందన్నారు. సమాజ హితం కోసం పని చేసి ఇలాంటి అరుదైన మెడల్స్ కు ఎంపిక కావాలని సీపీ పిలుపునిచ్చారు.

**ప్రజలు...**

కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డికి పోలీసు స్టేషన్ పరిధిలోని ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు. ఐపీఎం అందుకున్న సీఐని ఘనంగా సత్కరించారు.



**ఘన స్వాగతం...**

ఐపీఎం అందుకున్న తర్వాత తొలిసారి పోలీస్ స్టేషన్ కు చేరుకున్న నిరంజన్ రెడ్డికి సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. అత్యంత అరుదైన మెడల్ అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. నిరంజన్ రెడ్డిని ఆదర్శంగా తీసుకోవలసిన అవసరం ఉందని పోలీస్ స్టేషన్ సిబ్బంది అభిప్రాయపడ్డారు.

# హైకోర్టులో స్టే కారణంగానే పథకం అమలులో జాప్యం

**-పథకాల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది**
**-పదేళ్ల తర్వాత రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల మంజూరు**
**-కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వాసం రాజేందర్**



**చురకలు విలేకరి, రాయికల్, ఆగస్టు 17 :** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక సంక్షేమ పథకాలైన కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాల చట్టబద్ధతను సవాలు చేస్తూ అడ్వకేట్ విజయ్ గోపాల్ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా చెక్కుల పంపిణీలో జాప్యం ఏర్పడిందని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వాసం రాజేందర్ అన్నారు.సోమవారం రాయికల్ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ అర్హులైన నిరుపేద ఆడ బిడ్డ కుటుంబానికి కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికీ హైకోర్టు పిటిషన్ తోనే జాప్యం ఏర్పడిందని తెలిసి కూడా బిఆర్ఎస్ నాయకులు రోడ్డెక్కి ధర్నా చేయడం విడురంగా ఉందన్నారు. అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సంక్షేమ పథకాల అమలను చూసి ఓర్వలేక ఉనికి కోసమే నిరసన తెలుపుతున్నారన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం రెండు పర్యాయాలు అధికారం చేపట్టిన గడిచిన 10ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్లను,పెన్షన్ ఇవ్వలేదని 2 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను,ఉచిత బస్సు,ఉచిత విద్యుత్తు, సన్నబియ్యం వంటి మహోన్నత కార్యక్రమాలను అమలు చేసిందన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో పెన్షన్ వచ్చే భర్త మృతి చెందితే భార్యకు వితంతు పింఛన్ వచ్చేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుతం 7 రకాల పింఛన్ల కు ప్రభుత్వం దరఖాస్తుకు నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు.ప్రజలు సంతోషంగా పింఛన్ల కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారని వారిని తప్పుదోవ పట్టించేందుకు నిరసనలు చేపట్టడం ఏంటని ప్రశ్నించారు.అర్హులైన వారు ఈపాస్ ద్వారా కల్యాణ లక్ష్మి ,షాది ముబారక్ దరఖాస్తులు తీసుకుంటుందని రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ చేస్తున్నారని పథకం అమలు ఎక్కడ ఆగలేదన్నారు.బీడీ పెన్షన్ టేకేదార్ పెన్షన్ లేబర్ అధికారుల ద్వారా ప్రభుత్వం సర్వే చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్,కో ఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్, నాయకులు పిప్పోజి మహేందర్ బాబు,సుధావేణి మురళి, అల్లే పురుషోత్తం,సుదర్శన్, ముక్కెర ప్రసాద్,అనుమండ్ల చంద్ర తేజ,కాసవేని రాజేష్, గట్టు నవీన్, కొత్తపెల్లి అరవింద్,కటుకం సాయి పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అమలు చేయాలని బిఆర్ఎస్ నాయకుల ధర్నా

**చురకలు విలేకరి, రాయికల్, ఆగస్టు 17 :** రాష్ట్ర బి.ఆర్.యస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు రాయికల్ మండల కేంద్రంలో బి.ఆర్.యస్ శ్రేణుల నిరసన కార్యక్రమం చేపట్టారు. రాయికల్ పట్టణంలోని తాహసిల్దార్ చౌరస్తా వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అప్పటి ముఖ్యమంత్రి, కేసీఆర్ ప్రతిష్టత్మకంగా ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ పథకాలను నీరుగార్చే విధంగా వ్యవహరిస్తున్న ప్రభుత్య తీరును ఖండిస్తున్నామన్నారు. అర్హులైన వృధులకు ,బీడి కార్మీకులకు ఆసరా పెన్షన్ అమలు చేయకపోవడం దారుణమని అన్నారు. ప్రభుత్వం నిలిపివేసిన ప్రజా సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలనీ,రైతు భీమా ప్రీమియంను వెంటనే చెల్లించాలని, రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా యూరియాను అందుబాటులోకి తీసుకురావాలనీ,విద్యార్థులకు నిలిపివేసిన ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ర్యాలీగా వెళ్లి ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి దరఖాస్తు సమర్పించారు.ఈ కార్యకమంలో మండల,పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్,ఎలిగేటి అనిల్,మున్సిపల్ వైస్ ఛైర్మన్ తురగ సౌజన్య,కౌన్సిలర్లు రాకేష్



నాయక్, సర్పంచ్ గుమ్మడి సంతోష్,ప్రధాన కార్యదర్శులు రత్నాకర్ రావు,మహేష్ గౌడ్,నాయకులు కొయ్యాడి మహిపాల్ రెడ్డి,మ్యాకల రమేష్, శ్రీధర్,బత్తిని భూమయ్య, నాగరాజు,గంగాధర్, రవి,సుధీర్ రెడ్డి,కన్నక మహేందర్, అత్తినేని గంగారెడ్డి,చాంద్ పాషా, దివాకర్ రెడ్డి,ప్రశాంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్లో..అంబేద్కర్ చుట్టూ.. ఫ్లెక్సీలు, తోరణాలు ఏల?

**-ఫ్లెక్సీలు తోరణాలు తొలగించండి**
**-మునిసిపల్ కమిషనర్‌కి వినతి పత్రం అందజేసిన ప్రజా సంఘాల ప్రతినిధులు**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 17 :** హుజురాబాద్ పట్టణంలో బస్టాండ్ కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహం చుట్టూ రాజకీయ పార్టీలు, నాయకులు వివిధ సభలు, సమావేశాల సందర్భంగా ఫ్లెక్సీలు,జెండాలు, తోరణాలు కడుతూ విగ్రహం కనబడకుండా చేస్తున్నారని ప్రజా సంఘాల నేతలు ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం ప్రజాసంఘాల ప్రతినిధులు స్థానిక మున్సిపల్ కమిషనర్ బికిషన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అంబేద్కర్ గ్రహం చుట్టూ ప్రకటనలు ఉన్న బోర్డులు, ఫ్లెక్సీలు పార్టీల తోరణాలు, పోస్టర్లు వెంటనే తొలగించాలని , భవిష్యత్తులో ఎవరు అక్కడ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నేతలు కోరారు. అంబేద్కర్ అందరివాడని, ఆయన విగ్రహాన్ని కనిపించకుండా చేయడం దారుణమని అన్నారు. రాజకీయ పార్టీలు నాయకులు ఈ విషయాన్ని గుర్తించాలని కోరారు. అంబేద్కర్ విగ్రహాన్ని గౌరవించాల్సిన బాధ్యత పార్టీలకు అతీతంగా అందరిపై ఉందన్నారు. రాజకీయ పార్టీలు సభలు సమావేశాల సందర్భంగా తోరణాలను బయట డివైడర్లకు కట్టుకోవచ్చని సూచించారు. అంతేకానీ విగ్రహం కనబడకుండా చుట్టూ తోరణాలు కట్టడం మంచిది కాదన్నారు. ఇప్పటి నుండి రాజకీయ పార్టీలు నేతలు ఫ్లెక్సీల విషయంలో ప్రకటనల బోర్డుల విషయంలో జాగ్రత్త వహించాలని, భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూడాలని కోరారు. కమిషనర్ ను కలిసిన వారిలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి తునికి సమ్మయ్య, మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి పసుల స్వామి, ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు వేల్పుల రత్నం, ముదిరాజ్ మహాసభ జిల్లా ఉప అధ్యక్షుడు కొలిపాక సమ్మయ్య, ఆర్టీసీ జేఏసీ నాయకులు వేల్పుల ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**- ఇద్దరికి గాయాలు**

**చురకలు ప్రతినిధి కోరుట్ల,ఆగస్టు 17 :** కోరుట్ల పట్టణంలోని ఎరుకలవాడ వద్ద గాంధీ విగ్రహం సమీపంలో ఎన్‌హెచ్-63 రహదారిపై ఆదివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.ఈ ప్రమాదంలో కోరుట్ల పట్టణంలోని ప్రకాశం రోడ్డుకు చెందిన గంగాదేవి రాహుల్ (18) తండ్రి శ్రీనివాస్ మృతి చెందగా మరో ఇద్దరు యువకులు గాయపడ్డారు. పోలీసుల వివరాల ప్రకారం రాహుల్ తన స్నేహితులు దుంపేట వర్షిత్ సళ్ళం శ్రీశాంత్‌లతో కలిసి శ్రీశాంత్‌కు చెందిన కేటీఎం ద్విచక్ర వాహనం (టీఎస్-01-ఈఎల్-0414)పై భోజనం కోసం మెట్పల్లి రోడ్డు వైపు వెళ్లారు. అనంతరం తిరిగి వస్తుండగా ఎరుకలవాడ వద్ద రోడ్డుకు ఎడమవైపున ఉన్న కాల్వర్ట్ వద్దకు చేరుకునే సమయంలో వాహనం అతివేగంగా అజాగ్రత్తగా నడపడంతో కాల్వర్ట్‌ను ఢీకొట్టింది. ప్రమాదంలో రాహుల్ రోడ్డుపై పడిపోవడంతో తలకు బలమైన గాయమై తీవ్ర రక్తస్రావం జరిగింది. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. వర్షిత్ శ్రీశాంత్‌లకు గాయాలు కావడంతో వారు వేర్వేరు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై కోరుట్ల పోలీసులు సోమవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. యువత వాహనాలు నడిపేటప్పుడు వేగాన్ని నియంత్రించి తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పోలీసులు సూచించారు.

## కొండగట్టులో భక్తుల రద్దీ



**చురకలు విలేకరి,మల్యాల,ఆగస్టు 17 :** శ్రావణమాసం పురస్కరించుకుని ఆదివారం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో భక్తులరద్దీ కొనసాగింది. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు కొండగట్టుకు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి.భక్తులు క్యూలైన్లలో బారులు తీరి స్వామివారి దర్శనం కోసం వేచి ఉన్నారు.కొందరు భక్తులు ప్రత్యేక మొక్కులు చెల్లించుకుని,అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.శ్రావణ మాసం సందర్భంగా కొండగట్టుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.పోలీసులు బందోబస్తు ఏర్పాటుచేసి రద్దీని నియంత్రించారు.

## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలి



**చురకలు విలేకరి, మల్యాల, ఆగస్టు 17 :** కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలని, పెండింగ్లో ఉన్న లబ్ధిదారులకు వెంటనే నగదు చెల్లించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మల్యాల తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలిచే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రభుత్వం కొనసాగించాలని కోరారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకుని పెండింగ్లో ఉన్న లబ్ధిదారులకు ఎలాంటి జాప్యం లేకుండా నగదు అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మధుసూదనరావు, తైధాల శ్రీలత, టి.రాజేందర్, దోనతరవేణి శేఖర్, అజారుద్దీన్, దశరథం, కొంక నరేషయ్య, తుళ్ల నవీన్, అనిల్రెడ్డి, అమీర్, మల్లేశం, తిరుపతిగౌడ్, అరుణ్, సాంగ సత్యం, సుదర్శన్రెడ్డి, బలే సంజీవ్, అడువాల కృష్ణ, రామచంద్రరెడ్డి, త్రినాథ్, తిరుపతి, పోతాని శ్రీనివాస్ తో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాన్సులేట్ జనరల్‌లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**జెద్దా, ఆగస్టు, 17 :** జెద్దాలోని భారత కాన్సులేట్ జనరల్, తమ ప్రాంగణంలో 15 ఆగస్టు 2026న భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. ఈ వేడుకలో భారతీయ సమాజానికి చెందిన సుమారు 600 మంది సభ్యులు, కాన్సులేట్ అధికారులు, సిబ్బంది మరియు భారతదేశ మిత్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జాతీయ గీతాలాపనతో వేడుకలు ప్రారంభమయ్యాయి. అనంతరం కాన్సుల్ జనరల్ ఫహద్ అహ్మద్ ఖాన్ సూరి జాతీయ పతాకాన్ని ఎగురవేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం కాన్సుల్ జనరల్, 80వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా గౌరవనీయ భారత రాష్ట్రపతి జాతికి చేసిన ప్రసంగాన్ని చదివి వినిపించారు.తన ప్రసంగంలో, కాన్సుల్ జనరల్ భారతదేశం యొక్క అద్భుతమైన ప్రగతి మరియు పరివర్తన ప్రయాణాన్ని, అలాగే 2047 నాటికి 'విక్షత్ భారత్' దార్శనికత దిశగా





సాగుతున్న సామూహిక కృషిని గురించి ప్రస్తావించారు. పెరుగుతున్న భారత్-సౌదీ అరేబియా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఆయన ప్రముఖంగా పేర్కొన్నారు. సౌదీ అరేబియా రాజ్యంలో ఉన్న 27 లక్షల మంది భారతీయ సమాజం, రెండు దేశాల మధ్య ఒక సజీవ వారధిగా అందిస్తున్న అమూల్యమైన సేవలను ఆయన గుర్తించారు. అంతేకాకుండా, తక్షణ స్పందన, అందుబాటు మరియు ప్రజల కేంద్రీకృత సేవలను అందించడంలో కాన్సులేట్ యొక్క నిబద్ధతను ఆయన పునరుద్ఘాటించారు. ఈ వేడుకలు భారతదేశం యొక్క గొప్ప సాంస్కృతిక వైవిధ్యాన్ని కూడా ప్రదర్శించాయి. జెద్దాలోని అంతర్జాతీయ భారతీయ పాఠశాల విద్యార్థులు మరియు భారతీయ సమాజ సభ్యులు దేశభక్తి గీతాలను ఆలపించి, ఈ కార్యక్రమానికి మరింత దేశభక్తిని జోడించారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు నిర్వహించిన వివిధ పోటీల విజేతలను ఈ కార్యక్రమంలో సన్మానించారు. ఈ వేడుకలలో భారతదేశం యొక్క గొప్ప పాక వారసత్వాన్ని ప్రతిబింబించేలా, విభిన్న ప్రాంతీయ భారతీయ వంటకాలను కూడా ప్రదర్శించారు. ఈ మెనూలో కాన్సులేట్ యొక్క 'సాత్విక్ ఆహార్' చొరవ స్ఫూర్తిని కూడా పొందుపరిచారు. ఇది సమతుల్య పోషణ, ఆరోగ్యకరమైన ఆహార ఎంపికలు మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిపై దాని నిరంతర ప్రాధాన్యతను బలపరిచింది. 5. వేడుకల్లో భాగంగా కాన్సులేట్‌లో ఒక ప్రత్యేక 'హర్ ఘర్ త్రివర్ణ పతాకం' ప్రదర్శనను ఏర్పాటు చేశారు. భారతీయ సమాజ సభ్యులు, అతిథులు, కాన్సులేట్ అధికారులు మరియు వారి కుటుంబ సభ్యులు ఈ ప్రదర్శనను సందర్శించి, భారతదేశ ఐక్యత, స్వేచ్ఛ మరియు ఉమ్మడి జాతీయ గర్వానికి ప్రతీక అయిన త్రివర్ణ పతాకాన్ని వేడుకగా జరుపుకుంటూ, 'హర్ ఘర్ త్రివర్ణ పతాకం' ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకలలో భాగంగా 'స్వచ్ఛతా అభియాన్' కింద ఒక స్వచ్ఛతా కార్యక్రమం కూడా నిర్వహించబడింది. ఇందులో కాన్సులేట్ సభ్యులు మరియు భారతీయ సమాజ సభ్యులు పాల్గొని, పరిశుభ్రత మరియు మెరుగైన పర్యావరణం పట్ల తమ సామూహిక బాధ్యతను చాటిచెప్పారు.

# శ్రీరామాలయ పునర్నిర్మాణానికి ఎమ్మెల్యే పవార్ శంకుస్థాపన

**చురకలు ప్రతినిధి,నిర్మల్, ఆగష్టు, 17 :** నిర్మల్‌జిల్లా లోకేశ్వరం మండలం లోని రాజుర గ్రామంలో శ్రీ రామాలయ పునర్నిర్మాణ పనులకు ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ శంకుస్థాపన చేశారు. దేవాదాయ ధర్మాదాయ శాఖకు చెందిన సిజిఎఫ్ నిధులు రూ.40 లక్షలతో చేపట్టనున్న ఆలయ పునర్నిర్మాణ పనులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ ప్రజల విశ్వాసానికి ప్రతీకలైన ఆలయాల అభివృద్ధితో పాటు గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వాలు రాష్ట్ర కట్టుబడి ఉందన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమం లో చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థు ల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యానికి క్రీడలు ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు.విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధి కి ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న సమస్యల ను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.పాఠశాలలో విద్యా ర్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యా యుల కొరత లేకుండా చూడాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యార్థుల చదువుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఉపాధ్యాయులను కేటాయించేలా సంబంధిత అధికారులతో మాట్లాడు తానని తెలిపారు.అలాగే పాఠశాలలో విద్యార్థులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు డైనింగ్



హాల్ అవసరాన్ని కూడా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.రాజుర గ్రామ ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను ఎమ్మెల్యే పరిశీలించారు. గ్రామంలో రహదారులు, సాగునీరు, తాగునీరు, విద్య, పాఠశాల మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను చేపట్టి రాజుర గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యమని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# హుజురాబాద్లో.. తల్లిదండ్రులకు అవగాహన సదస్సు

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 17 :** తెలంగాణ విద్యాశాఖ సమగ్ర శిక్ష విభాగం ఆధ్వర్యంలో హుజురాబాద్,జమ్మికుంట,వీణవంక ఇల్లంతకుంట,సైదాపూర్,శంకరపట్నం మండలాలకు సంబంధించి భవిత కేంద్రంలో చదువుతున్న ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల తల్లిదండ్రు లకు ఒకరోజు అవగాహన కార్యక్రమం సోమవారం స్థానిక భవిత కేంద్రం-ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రత్యేక



అవసరాలు ఉన్న పిల్లల్లో విభిన్న సామర్థ్యాలు ఉంటాయని వారిని విద్యలో ప్రోత్సహిస్తే వివిధ రంగాల్లో రాణిస్తారని తెలిపారు. ఈ విద్యార్థులకు ప్రభుత్వం నుంచి వచ్చే ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు డి ఎం శోభారాణి మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులు నిరాశ పడొద్దని, వారికి మంచి అవకాశాలు ఉన్నాయని, మంచి భవిష్యత్తు ఉందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్స్ ఆకుల నరేందర్, రాపర్తి గణేష్ ప్రత్యేక అవసరాలు గల పిల్లల యొక్క హక్కులు, అవకాశాలు, విద్యా సౌకర్యాలు మొదలైన వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐఈ ఆర్ పి జ్యోతి స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ రావుల స్వాతి, పైడాకుల సదయ్య, సిఆర్పి తాళ్లపల్లి అమరేందర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సీబీఎస్ఈ ఖో- ఖో క్రీడా పోటీల్లో

# ఏకశిల విద్యార్థుల హవా




**-బాలుర ఏపీ, తెలంగాణ సీబీఎస్ఈ క్లస్టర్ పోటీల్లో ప్రథమ స్థానం**

**-ఇదివరకే ప్రథమ స్థానంతో సత్తా చాటిన బాలికలు**

**-విజేతలను ప్రశంసించిన-చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి**

**చురకలు ప్రతినిధి,వరంగల్ ఆగస్టు 17 :** ఏపీ, తెలంగాణ సీబీఎస్ఈ క్లస్టర్-7 ఖో-ఖో ఛాంపియన్‌షిప్ బాలుర విభాగంలో ఐనవోలు మండలం పున్నేలుకు చెందిన ఏకశిల హై స్కూల్ బాలుర జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. మెదక్ జిల్లా తూప్రాన్‌లోని ఒలంపియా పాఠశాలలో ఈ నెల 8 నుంచి 10 వరకు జరిగిన ఖో-ఖో క్లస్టర్ పోటీల్లో 12 మందితో ఏకశిల హైస్కూల్ జట్టు పాల్గొంది. మొత్తం పోటీల్లో 84 జట్లు తలపడగా అద్భుతమైన ఆటతీరు కనబరిచిన ఏకశిల హైస్కూల్ బాలుర జట్టు విజయకేతనం ఎగురవేసి ప్రథమ స్థానంలో నిలిచారు.కాగా గత కొన్నిరోజుల క్రితం ఇదే పోటీల్లో ఏకశిల బాలికల జట్టు పాల్గొని ప్రథమ స్థానంలో నిలవడం గమనార్హం.ఈ ఘనతను సాధించిన సందర్భంగా విజేతలను ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి షీల్డులు అందించి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా పోటీల్లో విద్యార్థులు ప్రతిభ చూపడం హర్షనీయ మన్నారు.కాగా 24 మంది విద్యార్థులతో కూడిన రెండు జట్లు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. తమిళనాడులోని కాంచీపురం వీలమ్మల్ విద్యాలయ, సినీర్ కుప్పంలో సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 4 వరకు జరిగే జాతీయ స్థాయి సీబీఎస్ఈ పోటీల్లో జట్లు పాల్గొంటాయని ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏకశిల విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు మానసిక, శారీరక దృఢత్వాన్ని పెంపొందించేలా తీర్చి దిద్దుతున్నామన్నారు.అందుకు అనుగుణంగానే ఉన్నతస్థాయి ప్రమా ణాలను పాటిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.డి.బాబా, వైస్ ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్,ఇంచార్జి వ్యాయామ ఉపాధ్యాయుడు నర్సయ్య, కోచ్ రజినీకర్ ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గంభీరావుపేటలో తోటలో

# ప్రత్యక్షమైన భారీ కొండచిలువ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఆగష్టు 17 :** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని కటకం మృత్యుంజయం పంతులు తోటలో సోమవారం భారీ కొండచిలువ ప్రత్యక్షమైంది. తోటలో కూలీలు పనులు చేస్తుండగా సుమారు ఎనిమిది అడుగుల పొడవైన కొండచిలువ కనిపించడంతో వెంటనే కటకం మృత్యుంజయం పంతులు కు సమాచారం అందించారు. ఆయన కూలీలను అప్రమత్తం చేసి పామును చంపవద్దని సూచించారు. నాగుల పంచమి రోజున ఇంత పెద్ద కొండచిలువ కనిపించడంతో వెంటనే అటవీ అధికారులకు సమాచారం అందించారు.సంఘటనా స్థలానికి చేరుకున్న అటవీ అధికారులు కొండ చిలువను సురక్షితంగా బంధించి, పెద్దమ్మ ఫారెస్ట్ ప్రాంతంలోని అడవుల్లో వదిలేందుకు తీసుకువెళ్లారు.ఈ సందర్భంగా అటవీఅధికారిమాట్లాడుతూ పాములు కనిపించినప్పుడు వాటిని చంపకుండా వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.